విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 30, జూన్ 2025
8 పేజీలు

## నేటి నుంచి కార్పొరేషన్ కార్మికులు విధుల బహిష్కరణ

**కమిషనర్‌కు సమ్మె నోటీసు**

**విశాలాంధ్ర-చిత్తూరు:** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చిత్తూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు సోమవారం నుంచి విధు లను బహిష్కరించనున్నారు. విధుల బహిష్కరణకు సంబంధించి నోటీసును ఆదివారం చిత్తూరు నగరపాలక కమిషనర్ పి. నరసింహ ప్రసాద్‌కు అందజేశారు. నగరపాలక సంస్థలో ప్రధాన విభాగమైనా మంచినీటి సరఫరా పనుల్లో సోమవారం నుండి పూర్తిగా విధుల్లో పాల్గొనడం లేదని వినతిలో పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ -2లో

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

- కబ్జాలలో గత ప్రభుత్వంతో తీసిపోని కూటమి ప్రభుత్వం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

**విశాలాంధ్ర-తిరుపతి:** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కబ్జాలు చేయడంలో గత ప్రభుత్వంతో తీసుపోని విధంగా కూటమి ప్రభుత్వం నడుస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు తీవ్రంగా విమర్శించారు ఆదివారం తిరుపతి రూరల్ ఓటేరు గ్రామ శాఖ 8వ మహాసభ ఘనంగా జరిగింది. ఓటేరు గ్రామ పంచాయతీలోని గంగిరెడ్డుల కాలనీలో సిపిఐ శతవసంతాల ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆవిష్కరించారు. ఓటేరు సమతా నగర్‌లోని ఎర్రజెండాను చెంగల్ రాయలు ఎగురవేశారు. అనంతరం సమతా నగర్‌లో ఓటేరు గ్రామ శాఖ కార్యదర్శి కే.పద్మనాభ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అమలుపరుస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ దేశ సంపదను కార్పొరేటర్లకు అప్పగించాలనే ప్రయత్నం జరుగుతున్నదని ఆయన విమర్శించారు. దేశంలో రాజ్యాంగం ప్రజాస్వామ్యం పూర్తిగా సన్నగిల్లిందని కార్మిక హక్కులు కాల రాయబడుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏమాత్రం ప్రజాపాలన కొనసాగించకుండా గత ప్రభుత్వ పాలననే చేయడంలో చురుకుగా ఉంటుందన్నారు. అంటే అన్ని రకాల కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని చంద్రబాబు నాయుడుకు సిత్తు సిద్ధి ఉంటే తక్షణమే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చేస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రతి పేదవానికి ఇల్లు అందేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అనేకమంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచడంలో సిపిఐ ప్రముఖ పాత్ర పోషించిందని అందులో భాగంగానే ఓటేరు సమతా నగర్ కాలనీ రౌడీలకు ఎదురొడ్డి పోరాడి ఇండ్లు కాపాడుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జే విశ్వనాథ్ మాట్లాడుతూ సిపిఐ శత వసంతాల వేడుకల సందర్భంగా ఓటేరు గ్రామ శాఖ పరిధిలో చాలా అద్భుతంగా మహాసభలు నిర్వహించినందుకు గ్రామ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ప్రధానంగా సంచార జీవులుగా ఉంటున్నటువంటి గంగిరెద్దుల తక్షణమే ప్రభుత్వ స్పందించి -2లో

## టిటిడి మరో సరికొత్త ఆలోచనతో ముందడుగు

### వివిధ సేవలపై భక్తుల నుండి టీటీడీ విస్తృత అభిప్రాయ సేకరణ

**విశాలాంధ్ర-తిరుపతి:** భక్తులకు అందిస్తున్న వివిధ సేవలను ఎప్పటికప్పుడు మరింత మెరుగుపరచడంలో భాగంగా గత కొంత కాలంగా టీటీడీ భక్తుల నుండి విలువైన అభిప్రాయాల్ని వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేల ద్వారా సేకరించడం ప్రారంభించింది. ఐవీఆర్ఎస్, వాట్సాప్ల ద్వారా ఈ- సర్వీస్, శ్రీవారి సేవకుల ద్వారా మాన్యూవల్ సౌర్వే లను ప్రారంభించి టీటీడీ భక్తుల నుండి అభిప్రాయాలు తీసుకుంటోంది.ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ సర్వే.. ఈ ఎలక్ట్రానిక్ సర్వే విధానం ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, క్యూ లైన్ల నిర్వహణ మరియు లగేజ్ కౌంటర్ల పై మొత్తం 16 ప్రశ్నలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు. వాట్సాప్ ఫీడ్ బ్యాక్ విధానం... తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే (వాట్సాప్ నెం: 9399399399) టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది.ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైనవి)ను ఎంచుకోవాలి.శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణల తిరుమల, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రత్యక్షంగా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతోంది. ఈ విధానంలో సేవకులు టీటీడీ రూపొందించిన ప్రశ్నావళితో కూడిన అప్లికేషన్ ను తమ మొబైల్లోడౌన్లోడ్ చేసుకుని భక్తుల నుండి అభిప్రాయాలు సేకరిస్తారు. త్వరలోనే టీటీడీ మొబైల్ యాప్ మరియు టిటిడి బుకింగ్ పోర్టల్ నుండి భక్తులు యొక్క విలువైన సలహాలు సూచనలు తీసుకొనడానికి అప్లికేషన్ రూపొందించబడుతున్నది. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, సేవలను మరింత మెరుగు పరచడం కోసం ఈ సర్వేల ద్వారా వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించడం జరుగుతోంది. ఈ విధానాల ద్వారా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసి ఆన్‌లైన్ సేవలను మెరుగుపరిచేందుకు తోడ్పడాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

ముందస్తు అడ్మిషన్లు, డొనేషన్లు వసూలు చేస్తున్న

## ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి

**విశాలాంధ్ర-తిరుపతి:** ప్రభుత్వ నియమ నిబంధనలను, ఫీజుల నియంత్రణ చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, తిరుపతిలోని ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీ అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ కార్యదర్శి శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అడ్మిషన్ల పేరుతో భారీ డొనేషన్లు వసూలు చేయడంతో పాటు, ఫీజు నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్‌సి) నిర్ధారించిన ఫీజుల కంటే కూడా ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కానాల శివారెడ్డి నేడు స్పష్టం చేశారు. ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ అడ్మిషన్ ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటేషన్ ఫీజు చట్టాన్ని మరియు ఫీజు నియంత్రణ చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. సీఎస్ఈ అడ్మిషన్ కావాలని వెళ్లిన తల్లిదండ్రుల దగ్గర నుండి సీటు కోసం రెండు లక్షల రూపాయల డొనేషన్‌తో పాటు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఇరవై వేల రూపాయలు ఫీజుగా చెల్లించాలని యాజమాన్యం డిమాండ్ చేస్తోంది. అదేవిధంగా, ఈసీఈ అడ్మిషన్ల కోసం లక్షన్నర రూపాయల డొనేషన్, ప్రతి సంవత్సరం లక్షా ఎనభై వేల రూపాయల ఫీజు వసూలు చేస్తున్నారు. ఫీజు నియంత్రణ కమిటీ నిర్ధారించిన ఫీజులను వీరు ఏ మాత్రం పాటించడం లేదు. ఇది పూర్తిగా అన్యాయం, అక్రమం" అని శివారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్ఈ, ఈసీఈ తో పాటు ఇతర బ్రాంచ్‌లకు కూడా ఇదే తరహాలో డొనేషన్లు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇది విద్యను వ్యాపారం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. చట్టాన్ని ఇలా నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని శివారెడ్డి పునరుద్ఘాటించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీపై సమగ్ర దర్యాప్తు జరపాలని శివారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమంగా డొనేషన్లు, అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే గత పదేళ్లలో మేనేజ్‌మెంట్ కోటాలో జరిగిన అడ్మిషన్లపై సీఐడీ దర్యాప్తు జరపాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి ఇప్పించాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కూటమి ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి) వారికి శాశ్వత గృహ నిర్మాణం ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా కాపురముంటున్న సమతా నగర్ పేదలందరికీ శాశ్వత పట్టాలను మంజూరు చేసేయాలని డిమాండ్ చేశారు ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటం చేస్తామని ఆ పోరాటంలో పేదలందరూ పాల్గొనాలని ప్రతి పేదవాడి సమస్య పరిష్కారం జరగాలంటే ఎర్రజెండా ఒక్కటే సరైన మార్గమని వాళు స్పష్టం చేశారు ఈ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి చలపతి ఉదయ్ కుమార్ ఓటేరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పి.కృష్ణ నగర కార్యవర్గ సభ్యులు ఎం.రామకృష్ణ కేవై రాజా ఎన్ శివ శ్రీ రత్నమ్మ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు ముని సింగల్ రాయులు భూపతిరెడ్డి కృష్ణారెడ్డి రెడ్డప్ప హరి నాగభూషణం బాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధులు బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి) కార్మికులు అందరూ విధుల బహిష్కరణలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శరవణ, ప్రధాన కార్యదర్శి డి.శివకుమార్, కోశాధికారి కే.ఆర్.శివప్రసాద్ గౌరవ సలహాదారు పి.వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం.హరికృష్ణ, ఎన్.వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ టి.గోపాలాచారి, ఏ.ఉష యూనియన్ సభ్యులు కే.వీ.సునీల్ కుమార్, పి.శంకర్, ఎస్.పీరుల్లా, ఎం.వేల, కే.సుజాత, వెంకటేష యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మండల రాజకీయాలలో కీలకంగా మారనున్న కాంగ్రెస్ నాయకులు జనార్దన్ గౌడ్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల నాయకులు బి.జనార్దన్ గౌడ్ ఈసారి జరగబోవు స్థానిక ఎన్నికలలో మండలానికి కీలకంగా మారనున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. అటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మొగసాల కృష్ణమూర్తి, ఇటు టిడిపి తరపున కిషోర్ గౌడ్ పోటీలో ఉండగా వీరిద్దరికీ హార్ట్ బీట్ ను పెంచే విధంగా జనార్దన్ గౌడ్ అండ్ ఫ్యామిలీ తయారవుతున్నట్లు తెలుస్తున్నది.జనార్దన్ గౌడ్ కుమారుడు బి జే అనిల్ గౌడ్ కర్ణాటక రాష్ట్రం కొప్పల్ డిస్టిక్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉన్నారు.ఈ మధ్యకాలంలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మ తో మంతనాలు జరిపినట్లు తెలుస్తున్నది. ఇదే ఊపుతో మండలంలోనేకాకుండా నియోజకవర్గ పరిధిలో పార్టీ నాయకులతో కార్యకర్తలతో మంతనాలు చేస్తున్నట్లు, క్యాడర్ను బలపరిచే విధంగా ఆర్థికంగానూ, సామాజికంగానూ పట్టును సాధించే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది. బైరెడ్డిపల్లి మండలంలో జనార్దన్ గౌడ్ కి మంచి పట్టున్న విషయం అందరికీ తెలిసినదే. ఆయన ఆశీర్వాదం లేకుండా మండలంలో నెగ్గడం ఏ రాజకీయ పార్టీకి కూడా అంత సులువు కానీ విషయం అని నియోజకవర్గ పరిధిలో నాయకులకు తెలుసు. ఇన్ని రోజులు కొన్ని కారణాల వలన గౌడ్ ఫ్యామిలీ రాజకీయాలకు దూరంగా ఉన్న విషయం అందరికీ తెలిసినదే,అయితే ఈ మధ్యకాలంలో ఆయన కుమారుడు అనిల్ గౌడు మండలంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రతి పంచాయతీలోనూ తనకున్న శైలిలో పార్టీ కేడర్ను సన్నద్ధ పరుస్తున్నట్లు, రాబోవు స్థానిక ఎన్నికలలో గట్టి పోటీ ఇవ్వనున్నట్లు, విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. మండల ప్రజలకు జనార్దన్ గౌడ్ అంటే గౌరవ మర్యాదలు ఉన్నాయి. ఆయన మాటంటే వేదవాక్కుగా భావించే కార్యకర్తలు ఇప్పటికీ ఉన్నారు, ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి తమ ఆస్తులను సైతం లెక్కచేయకుండా పేదలకు పంచి మంచి పేరు సంపాదించుకున్న జనార్దన్ గౌడ్ తరపున అనిల్ గౌడ్ రాజకీయాలలోకి రావడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలలో స్థానిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో మండలంలో రాజకీయ చదరంగం మొదలైంది,ఇప్పటినుండే మండలంలోని నాయకులు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో ఒక్కసారిగా జనార్దన్ గౌడ్ తరపు నుండి గట్టి పోటీ ఇవ్వడానికి సమాయత్తమవుతున్న అనిల్ గౌడ్ ఎంతవరకు గట్టిగా నిలబడి మండలంలో తమ సత్తా చాటుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# అనధికారికంగా ప్రెస్, పోలీసు, టిటిడి స్టిక్కర్ వేసుకున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా ప్రెస్, పోలీసు, టిటిడి స్టిక్కర్ వేసుకున్న వాహనదారుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రెస్, పోలీస్, టిటిడి స్టిక్కర్ వేసుకుంటే అలాంటి వారి పై చర్యలు తీసుకొనబడతాయి.జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్లు వేసుకున్న ప్రెస్ 41 వాహనాలు, పోలీసు 54 మంది వాహనాలు, దీంతో పాటు టిటిడి ఉద్యోగులు పేరుతో స్టిక్కర్లు అనాధికారికంగా ఉన్న 31 తొలగించడం జరిగినది.వారందరికి మొదటి తప్పు గా పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది తిరుపతి జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్, పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకున్న వారిపై చర్యలు తీసుకుంటాము.ప్రెస్, పోలీస్, టిటిడి విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్టపరపరంగా నేరం.ఇక నుండి ఎవరైన ప్రెస్, పోలీసు, టిటిడి స్టిక్కర్స్ గుర్తింపు కార్డులు లేకుండా వేసుకుని తిరిగే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. పోలీసు వారు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది.జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారిగా వివరాలు:- తిరుపతి సబ్ డివిజన్ పరిధిలో 35. తొలగించడం జరిగినది. చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలో 35. తొలగించడం జరిగినది.శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో 7. తొలగించడం జరిగినది. రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో 5. తొలగించడం జరిగినది.పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలో 3. తొలగించడం జరిగినది. తిరుపతి ట్రాఫిక్ సబ్ డివిజన్ పరిధిలో 50 తొలగించడం జరిగినది. గూడూరు సబ్ డివిజన్ పరిధిలో 5. తొలగించడం జరిగినది. నాయుడు పేట సబ్ డివిజన్ పరిధిలో 23. తొలగించడం జరిగినది.

## నేరాల కట్టడికే కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గూడూరు: నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్ అని గూడూరు రూరల్ ఎస్.ఐ. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు రూరల్ పరిధిలోని టిడ్కో గృహల్లో పోలీ సులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్.ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అనుమానితులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. సరైన పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## అనుమానాస్పద రీతిలో మృతదేహం

విశాలాంధ-రేణిగుంట: రేణిగుంట పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక వాడలోని ఓ ప్రైవేట్ కర్మాగారం సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభించడంతో కలకలం రేపింది. వరస అనుమానాస్పద మృతదేహాలతో రేణిగుంట ప్రాంతం ఒకసారిగా ఉలిక్కి పడింది. సంఘటన స్థలానికి చేరుకున్న గాజుల మన్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా కు తరలించారు.

# పుత్తూరు ఫ్లైఓవర్ బ్లాక్అవుట్

- 600 మీటర్ల బ్రిడ్జిపై ఒక్క లైటూ లేకుండా అంధకారంలో ప్రయాణం
- ప్రజలు భయంతో అధికారులు స్పందించాలని డిమాండ్
- చీకటి పాలన.. మున్సిపల్ అధికారులు ఎక్కడ?

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని 600 మీటర్ల పొడవైన ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆదివారం రాత్రి ఒక్క స్ట్రీట్ లైటు వెలగలేదు. ఈ అంధకార పరిస్థితుల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో దృష్టి మాయం కావడంతో ప్రమాదాలకు ఆహ్వానంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు మున్సిపల్ అధికారులను తక్షణం స్పందించాలని, ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫ్లైఓవర్పై కాంతివంతమైన లైటింగ్ ఏర్పాటు చేసి, నగర ప్రజలకు భద్రత కల్పించాలన్నదే వారి విజ్ఞప్తి.

## పచ్చదనం-పారిశుద్ధ్యమే ప్రభుత్వ లక్ష్యం

- పారిశుద్ధ్యంలో పలమనేరును ప్రథమ స్థానంలో నిలుపుదాం
- ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 1.12 కోట్లతో ప్లాంట్ కు శంకుస్థాపన

విశాలాంధ్ర-పలమనేరు: పచ్చదనం పారిశుధ్యమే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం అని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మునిసిపల్ పరిధిలోని 8వ వార్డులో గల కంపోస్ట్ యార్డ్ నందు రూ. 1.12 కోట్లతో ఏర్పాటు చేయనున్న (బయో రేమిడియేషన్ మరియు బయో మైనింగ్ ద్వారా వ్యర్థ భూముల పునరుద్దరణ) ప్లాంట్ కు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పారిశుద్ధ్యంలో పలమనేరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో ఉత్పన్నమయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరముందన్నారు. దీంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగు పరచుకునే కార్యక్రమాలు చేపడుతూనే పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణానికి పెట్టింది పేరైన పలమనేరును పారిశుధ్య అంశంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు మనం కృషి చేద్దామని ఆయన కోరారు. అనంతరం కంపోస్ట్ యార్డ్ లోని వివిధ యూనిట్ లను ఆయన సందర్శించారు. తడి చెత్త - పొడి చెత్తల ద్వారా తయారయ్యే సేంద్రియ ఎరువు తయారీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు టిడిపి, జనసేన నాయకులు ఆర్వీ బాలాజీ,సుబ్రహ్మణ్యం గౌడ్, కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా, క్రిష్ణ మూర్తి, కిరణ్, మదన్, శ్రీధర్, చాంద్ బాషా మరియు జనసేన నాయకులు దిలీప్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో విద్యుత్ లైన్లు మార్పు

విశాలాంధ్ర- తొట్టంబేడు: మండలంలోని కొణత నేరి పంచాయతీ గుర్రప్ప నాయుడు కండ్రి గ్రామంలో ఇళ్ల మీద కరెంట్ తీగలు వేలాడుతున్న గత ప్రభుత్వ హాయంలో పలుమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించినా స్పందించక పోవడంతో అదే గ్రామంలో కల్లుగీత కార్మికుల గడ్డివాము కూడా విద్యుత్ ప్రమాదానికి గురై గడ్డివాము దగ్ధమైంది ఘటనలు కూడా ఉన్నాయని టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులను ఆదేశాలు జారీ చేసారని ఆదివారం ఏ ఈ బాలాజీ తన సిబ్బందితో ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలను మార్చడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు ధన్యావాదాలు తెలిపారు.

## ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి తెలంగాణ రాష్ట్రం వరంగల్ కు చెందిన గుండా లలిత్ కేశవ్ దంపతులు ఆదివారం రూ.51 వేలు... గుండా రామ్ శివకేశవ్ దంపతులు రూ.51 వేలు వంతున విరాళం అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 30వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడ వచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## నేడు ఆగ్నేయ గణపతికి పంచనామా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా మూడవ మాడవీధిలో వెలసిన ఆగ్నేయ గణపతి స్వామికి ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 9 నుంచి 10.30 గంటల లోపు పంచనామా నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. భక్తులు ఇది గమనించి సహకరించాలని ఆయన కోరుకున్నారు.

# తారక రామానగర్‌లో పోలీసుల కార్టెన్ సెర్చ్

### 18 ద్విచక్ర వాహనాలు మూడు ఆటోలు సీజ్

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆదివారం ఉదయం తారక రామా నగర్ లో రేణిగుంట ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, గాజుల మన్యం ఎస్సై సుధాకర్, ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానాస్పద వ్యక్తులను విచారించి వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా సరిగా లేని 18 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను సీజ్ చేశారు. సీఐ జయ చంద్ర మాట్లాడుతూ తారకరామా నగర్ లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఉపేక్షించబోమని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సాంఘిక కార్యక్రమాలు పాల్పడే వ్యక్తుల గురించి తగిన పారితోషికం ఇస్తామని వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## శుభగిరి నాయుడుకు పరామర్శ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజక వర్గం పరిధిలోని తిరుపతి రూరల్, పాకాల మండలాల్లో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ విషాదం జరిగిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి పంచాయతీ సర్పంచ్ బొల్లినేని సుభాషిణి చిత్ర పటానికి నివాళులు అర్పించి ఆమె భర్త శుభగిరి నాయుడును పరామర్శించారు. అనంతరం గాదంకి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి ప్రమాదంలో గాయపడటంతో ఆయనను పరామర్శించారు. అనంతరం సి.మల్లవరం గ్రామ పంచాయతీకి చెందిన కలికిరి శేఖర్ రెడ్డి దశ దిన కర్మ క్రియలకు హాజరై ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పర్యటనలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెంట ఆయా మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్వీ విద్యాదాన ట్రస్టుకు

## రూ.51 లక్షలు విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: చెన్నైకు చెందిన టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.51 లక్షలు విరాళంగా అందించింది. ఈ విరాళం చెక్కును సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ శనివారం సాయంత్రం తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్.వెంకయ్య చౌదరికి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# కాలువ పోరంబోకు స్థలం ఆక్రమణ

### చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్ రోడ్డు హెచ్.పీ గ్యాస్ గోడౌన్ అనుకుని ఉన్న కాలువ పోరంబోకు స్థలం ఆక్రమణ గురైంది. కబ్జాదారులు కాలువ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి ఫెన్సింగ్ వేసి నేటికీ 20 రోజులు గడుస్తున్నా అధికార యంత్రాంగం చోద్యం చూడడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. సుమారు 6 సెంట్లు పైగా కాలువ పోరంబోకు స్థలం ప్రధాన రహదారి అనుకొని ఉండడం కోట్లాది రూపాయిలు విలువ చేసే భూమి కావడంతో రాత్రికి రాత్రి కాలువను పూడ్చి జెసిబి తో చదును చేసి ఫెన్సింగ్ వేశారు. ఈ స్థలం రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి కూతపేట దూరంలో ఉండడం కొసమెరుపు. కాలువ స్థలం కబ్జాకు గురి కావడంతో రానున్న వర్షాకాలంలో నీరు ప్రధాన రహదారి మీదకు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా రెవెన్యూ, పురపాలక శాఖ అధికారులు స్పందించి కబ్జాకు గురైన కాలువ పరంబోకు స్థలాన్ని కాపాడాలని స్థానిక పుర ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ఆదమరిస్తే అంతే!

### ప్రమాదకరంగా ఐఓసీఎల్ గ్యాస్ పైప్ లైన్ గోతులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం చెరివి ప్రాంతం వద్ద తీసిన గోతులు ప్రమాదకరంగా మారాయి. ఐఓసీఎల్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి సంబంధిత ఏజెన్సీ ఈ గోతులు తీసే పనులను చేపట్టింది. అయితే చెరివి సబ్ స్టేషన్ నుంచి పోతున్న సింగల్ రోడ్డుకు అంచున గ్యాస్ పైప్ లైన్ వేయడానికి గోతులు తీశారు. ఇదే తరహాలో చెరివి మెయిన్ రోడ్ క్రాస్ నుంచి కూడా గోతులు తీసేశారు. అయితే రోడ్డుకు అంచున దాదాపు ఆరు అడుగుల గోతులు తీసి పైప్ లైన్ పూర్తకపోవడంతో వాహనదారులకు పెను ప్రమాదంగా మారింది. పైగా శ్రీసిటీ పరిశ్రమలో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులు షిఫ్ట్ ప్రకారం ఈ మార్గం మీదుగా విధులకు వెళ్లే పరిస్థితి ఉంది. దీంతోపాటు పలువురు కార్మికులు కంపెనీ బస్సుల్లో రాకపోకలు సాగించగా, మరికొందరు ద్విచక్ర వాహనాల ద్వారా పనులకు వెళ్తున్నారు. అయితే చెరివి ప్రాంతం వద్ద సింగల్ రోడ్డుకు అంచున గ్యాస్ పైప్ లైన్ గోతులు తీయడంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది.ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఏమాత్రం రోడ్డు అంచుకు వాహనాలు పక్కకు వస్తే గోతిలో పడాల్సిందే. తద్వారా లోతైన గోతులు కావడం వల్ల వాహనదారుల ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోయే ప్రమాదం లేకపోలేదు.గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు కోసం గోతులు తీసి ఆరు నెలలు పూర్తి కావస్తున్న ఇంతవరకు పైపులు ఏర్పాటు చేసి గోతులను పూడ్చడంపై సంబంధిత ఏజెన్సీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ పైప్ లైన్ గోతుల్లో పడి పలువురు ద్విచక్ర వాహనదారులు గాయాలు పాలయ్యారు. దీనిపై ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు ప్రస్తావించారు. అయినా కూడా రోడ్లు భవనాల శాఖ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. కాగా ఐఓసీఎల్ గ్యాస్ పైప్ లైన్ వేయడానికి తమిళనాడు నుంచి కవర్ పేట, పల్లవాడ మీదుగా ఆంధ్ర ప్రాంతం ఇరుగుళం గ్రామానికి ప్రవేశించాల్సి ఉంది. ఇక్కడ ఐఓసీఎల్ గ్యాస్ డిపో ఏర్పాటుకు సంబంధిత కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే అక్కడ రైతులు వ్యతిరేకించడంతో ఇరుగుళం ప్రాంతంలో ప్రస్తుతం ఐఓసీఎల్ ఎటువంటి పనులు చేపట్టలేదు. కానీ చెరివి మలుపు నుంచి శ్రీకాళహస్తి మార్గం వైపు యధావిధిగా గ్యాస్ పైప్ లైన్ గోతులు తీశారు. ఏది ఏమైనా చెరివి ప్రాంతం వద్ద తీసిన గోతుల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా పైప్ లైన్ ఏర్పాటు చేసి గోతులను పూడ్చడానికి అవసరమైన చర్యలు తీసుకునేటట్టు ఉన్నతాధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## డైట్ ప్రిన్సిపాల్‌గా చిత్తూరు డీఈవో వరలక్ష్మి

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్గా చిత్తూరు డీఈవో బి.వరలక్ష్మి ఆదివారం బాధ్యలు చేపట్టారు. గతంలో డైట్ ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శేఖర్ పదవీవిరమణ పొందడంతో చిత్తూరు జిల్లా డీఈవోగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి డైట్ ప్రిన్సిపాల్గా (ఎఫ్‌ఏసీ) బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న డైట్ కళాశాలల్లో అత్యున్నత స్థానంలో ఉన్న కార్వేటినగరం డైట్కు ప్రిన్సిపాల్గా బాధ్యతలు చేపట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అధ్యాపకులు సమయ పాలన పాటించి అత్యుత్తమ ఫలితాలు సాధించే ఒకగా విధులు నిర్వహించి డైట్ కాలాశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకు రాల సూచించారు. ఈక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్గా బాధ్యలు తీసుకున్న డీఈవో వరలక్ష్మికి పుష్పగుచ్చాలు అందించి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## డీవీ సత్రంలో వాహనాల తనిఖీలు

### వాహనాలపై ప్రెస్, పోలీస్ స్టిక్కర్లు ఉంటే చర్యలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: మద్యం సేవించి ఎలాంటి వారైనా వాహనాలను నడిపితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరించారు. దొరవారి సత్రం మండల పరిధిలోని తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద ఆదివారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ వాహన చోదకులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడపలన్నారు. ముఖ్యంగా ఆటో వారు పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపకూడదన్నారు. ప్రతి వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్, కచ్చితంగా ఉండాలన్నారు. అనాధికారిక స్టిక్కర్లు ఉంటే చర్యలు తప్పవ వాహనాలపై ఎవరైనా సరే అనాదిక కరంగా పోలీస్, ప్రెస్, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కరణ స్టిక్కర్లను వేసుకుంటే చర్ల తప్పువు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిత్యం వాహనాలు తనిఖీలు చేపడుతున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: శ్రీ రంగరాజపురం మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మర్రిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. ఈ ప్రమాదంలో తల మొండెం వేరవడంతో స్థానికులు కలవరపాటుకు గురయ్యారు. పోలీసుల కథనం మేరకు వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళ పల్లి గ్రామానికి చెందిన రమేష్ (44), శ్రీరంగరాజపురం మండలంలోని క్షీరసముద్రం గ్రామంలోని వారి సమీప బంధువు అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో వారి దహన క్రియలకు హాజరై తిరుగుప్రయాణం లో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మర్రిపల్లి గ్రామం వద్ద గ్రానైట్ తో వస్తున్న టాటా ఏసీ వాహనం వేగంగా వచ్చి బలంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో రమేష్ తల మొండెం, తల భాగం వేరవ్వడం తో అప్పటికే మృతి చెందినట్లు చెబుతున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంతో వాహనం నడపడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు స్థానికులు చెప్పారన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

## ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం లోనే ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయం వద్ద నాగరాజు వారి కుమార్తె రూప 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మేళం రవి యాదవ్, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తులసి నాయని పల్లిలో మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి బహిరంగ సభ

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -తిరుపతి: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయన పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను ముందస్తు పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆదివారం కలెక్టర్ సుమిత్ కుమార్, కడా పీడీ వికాస్ మర్మత్ ఏర్పాట్లు పనులను పరిశీలించారు. తుమ్మిశి పంచాయతీ దుంకుమానిపల్లెవద్ద హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలుచేశారు. అనంతరం తిమ్మరాజుపల్లె చేరుకుని, స్థానికులతోను, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. బహిరంగ సభ ఏర్పాట్ల గురించి చర్చించారు. కుప్పం మండల సచివాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి పర్య టన నేపథ్యంలో వారివారి శాఖల పరిధిలో జరుగున్న అభివృద్ధి పనులపై సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. రేపటి రోజు ముఖ్యమంత్రి పర్యటన సంబంధించిన కార్యక్రమాలపై అధికారికంగా ప్రకటన విడుదల కానున్నది.

### మహా న్యూస్ కార్యాలయంపై

## దాడిని ఖండించిన పుత్తూరు జర్నలిస్టులు

విశాలాంధ్ర-పుత్తూరు: తెలంగాణలో మహా న్యూస్ కార్యాలయం మరియు ప్రతినిధులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, పుత్తూరు పట్టణంలోని ఆదివారం అంబేద్కర్ సర్కిల్ వద్ద స్థానిక జర్నలిస్టులు నిరసన తెలిపారు. పత్రికా స్వేచ్ఛను అణచివేయాలనే దాడులను ఖండిస్తూ, మీడియాపై దాడి ప్రజల స్వేచ్ఛపై దాడి అనే నినాదాలతో వారు ప్లకార్డులు ప్రదర్శించారు. నగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తు ఆధ్వర్యంలో జర్నలిస్టులు, పుత్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, ఏఎస్‌ఐ పొన్ను స్వామికి తమ నిరసన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, స్థానిక మీడియా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించేందుకు జరిగే ప్రతి ప్రయత్నాన్ని ప్రతిజ్ఞాబద్ధంగా ఎదిరిస్తాం" అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రవి వర్మ రాజు సూర్యనారాయణ వర్మ రాజ్ లోకేష్ గుణ పదవేటయ్య ముత్తు అభి తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా లక్కాగృహదహనం

విశాలాంధ్ర -కార్వేటినగరం: కార్వేటినగ రంలో వెలసి ఉన్న శ్రీదౌపదీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి లక్కాగృహ దహనం కార్యక్రమాన్ని భక్తులకు కనులకు కట్టి నట్లు శ్రీవెంకటేశ్వర నాటక కళామండలి ప్రదర్శించారు. అదే విధంగా మధ్యాహ్నం భాగవతారిణి రెడ్డెమ్మ పాండవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు చేసిన లక్కాగృహ దహనాన్ని భక్తులను ఆకట్టుకునే విధంగా అభివర్ణించారు. ఉదయం ద్రౌపదీ ధర్మరాజుల వారి మూల విరాట్కు అర్చనకులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉభయ దారులైన రజక కలసులు అమ్మవారికి సమర్పించిన సారెతో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవ మూర్తులతో పాటు శ్రీకృష్ణుని సుందరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్ఠించి మంగళవాయిద్యాలు, బాణా సంచలు పేలు స్తూ గ్రామ వీదుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మధ్యాహ్నం నాగరాజుయాదవు కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రవియాదవు ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యాక్షులు కట్టరపరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉపకోశాధికారి సాయిరాయల్, ఉత్సతులు సుమన్యోదవు, బాబాఆచారి,కుమార్ ఆచారి పలువురు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీస్తు రాజు దేవాలయంలో స్వస్థత సభలు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని క్రీస్తు రాజు దేవాలయం చర్చిలో గత రెండు రోజులుగా జరిగినటువంటి స్వస్థత సభలు ఈరోజుతో ముగిసినాయి. ఈ సభలలో ఏసుప్రభువు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు జరపడం జరిగినది. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండే కాక చుట్టుపక్కల నియోజకవర్గాల నుండి కూడా భక్తులు ఇక్కడికి వచ్చి స్వస్థత సభలలో పాల్గొని ప్రార్థనలు చేయడం జరిగినది.

## భక్తులతో పోటెత్తిన బోయకొండ

### భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ ఏకాంబరం

విశాలాంధ్ర -చౌడేపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు ల నుండి ఆషాడం మాస్ ప్రారంభం సందర్భంగా భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.

## ఆకట్టుకున్న హిడింబాసుర, బకాసుర వధ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న ధర్మరాజస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మూడవ రోజైన ఆదివారం హిడింబాసుర, బకాసుర వధ ఘట్టం ఆకట్టుకుంది. ధర్మరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ ఘట్టం ప్రదర్శించారు. భీముడు పద్యాలు ఆలపిస్తూ హిడింబాసుర, బకాసురుని వధించడం భక్తులను ఆకట్టుకుంది. ఈ వేడుక తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కాగా ఉదయం భీముడు పురవీధుల్లో ఊరేగుతూ బిక్షాటన చేశారు. పురవీధుల్లో బిక్షాటన చేస్తున్న భీముని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

### తపాలా శాఖ ఉద్యోగుల సంఘం

## కార్యదర్శిగా వేలూరు సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఆదివారం పుంగనూరు తపాలా శాఖ బ్రాంచ్‌లో ఆల్ ఇండియా గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికలలో కార్యదర్శిగా వేలూరు సుబ్రహ్మణ్యం అధ్యక్షుడిగా కుదురు చిమనపల్లి బ్రాంచ్ నారాయణరెడ్డి కోశాధికారిగా కృష్ణమూర్తి లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సంఘం తరపున ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేష్ తెలిపారు. ఇటీవల చిత్తూరు పరిసర ప్రాంతాల్లో స్కూటర్లు చోరీకి గురైనట్లు ఫిర్యాదులు అందాయన్నారు. దీంతో ఆదివారం చిత్తూర్ నగరం రెడ్డి గుంట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు కు చెందిన రాజేష్ అనే వ్యక్తి తప్పించుకున్న ప్రయత్నం చేయడంతో పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. తదుపరి రాజేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగా చిత్తూరు ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను అపహరించి తమిళనాడుకు తీసుకెళ్లి అక్కడ తక్కువ ధరకు అమ్మేవాడినే తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు చెందిన రాజేష్ నుఅరెస్ట్ చేసి అతని వద్ద నుంచి చోరీ గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో వైష్ణవి దేవివైష్ణ

విశాలాంధ్ర-చౌడేపల్లి: చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల్లో నాలుగవ రోజు సందర్భంగా శ్రీ రక్తపంచమి వైష్ణవి దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ రోజున అమ్మవారిని దర్శించు కున్న వారికి సత్సంతానం, నవగ్రహ దోష నిర్మూలన, సర్వ కార్యసిద్ధి, భూ గృహ సమస్య పరిష్కారం జరుగుతుందని ఆలయ అర్చకురాలు శ్రావణి తెలియజేశారు. ఇచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ అందజేశారు తెల్ల నీళ్లపల్లి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి శంకరమ్మలుగా వ్యవహరించారు.

## వైసిపి నాయకులు సన్మానించిన మాజీ డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటి నగరం మండలంలోని మండల జెసిఎస్ చైర్మన్ పురంధర్ ను మాజీ డిప్యూటీ సీఎం సాల్వ్ కప్పి సన్మానించారు. అదేవిధంగా మండల పంచాయతీరాజ్ ఉపాధ్యక్షుడు జి. లోకనాథం నాయుడు పట్టాభి రెడ్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం జెడి నెల్లూరు వైసీపీ ఇన్చార్జి కృపాలక్ష్మిని సాల్వ్ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రేణిగుంట: మండల కేంద్రమైన రేణిగుంటలోని పాత ఈనాడు కార్యాలయం వెనుక వైపున అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తిని గుర్తించారు. పోలీసుల కథనం మేరకు ఇతను తిరుపతిలోని ఓ అపార్ట్మెంట్లో కాపలాగా ఉంటున్న కృష్ణారెడ్డి 65గా తెలిపారు. గాజుల మన్యం ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికి చెరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుంచి పడి ఒకరు మృతి



విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారి సత్రం రైల్వే స్టేషన్ సమీపంలోని నార్త్ యార్డ్ నుండు గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. సుళ్లురుపేట రైల్వే పోలీసులు వివరాల మేరకు 12841 కోరమండల్ ఎక్స్ప్రెస్ రైలు నుండి సుమారు 35 సంవత్సరాల వయసు కలిగిన ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. మృతి దేహాన్ని పంచినామ నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వా సుపత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం జి ఆర్ పి ఓ పి ఎస్సై చెన్నకేశవ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బొజ్జల ఏడాది పాలన జనరంజకం

**- ప్రగతి పథంలో శ్రీకాళహస్తి - టీడీపీ నేత కన్నలి ప్రతాప్ రెడ్డి**

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమి పాలన ప్రగతి పథంలో నడుస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి పరుగులు తీయిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏడాదిగా జనరంజక పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో జాడలేని అభివృద్ధి ఇప్పుడు కంటికి కనిపిస్తోందని తెలిపారు. శ్రీకాళహస్తి అంటే.. దక్షిణకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరుడు.. ఖండాంతరఖ్యాతి గాంచిన కలంకారి.. రాజకీయపరంగా మాత్రం బొజ్జల కుటుంబం గుర్తుకు వస్తుందన్నారు. ఆ కుటుంబం నుంచి బొజ్జల గంగ సుబ్బరామిరెడ్డి, ఆయన పెద్దకుమారుడు మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, చిన్న కుమారుడు బొజ్జల హరినాథ్ రెడ్డి రాజకీయ చిత్ర పటంలో ప్రముఖంగా నిలిచారని చెప్పారు. ఇప్పుడు ఆ కుటుంబం నుంచి వారసునిగా గోపాలన్న కుమారుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాజకీయ అరంగేటం చేసి ఎమ్మెల్యేగా కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయి మెజారిటీతో తిరుగులేని విజయాన్ని సాధించారని తెలిపారు. తమ కుటుంబ పెద్దల ఆశయాలకు అనుగుణంగా పయనిస్తూ శ్రీకాళహస్తి అభివృద్ధే లక్ష్యంగా ఒక విజన్ తో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందుకెళుతున్నారని చెప్పారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యేగా ఎన్నికైనా ఏడాది లోపే చేపట్టారన్నారు. చేసిన, చేస్తున్న అభివృద్ధి పనులు కంటి కనిపించేలా బొజ్జల మార్కు పాలన జరంజకంగా సాగుతూ ప్రజల అభిమానాన్ని చురగొంటోందని తెలిపారు. పట్టణంలోని ఓటేరు కాలువ అభివృద్ధికి రూ.50 లక్షల నిధులతో తొలుత ప్రారంభమైన అభివృద్ధి పనులు నేడు కోట్లాది రూపాయలతో జరుగుతున్నాయని చెప్పారు. రేణిగుంట మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.76.89 కోట్లను తీసుకొచ్చారన్నారు. శ్రీకాళహస్తీశ్వరా లయంలో దళారులకు అడ్డుకట్ట వేసి ఆదాయం గణనీయంగా పెరగడానికి ఎమ్మెల్యే బొజ్జల అమలు చేసిన సంస్కరణలు కారణంగా పేర్కొన్నారు. శ్రీకాళహస్తీ శ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యుద్ధప్రాతిపదికన ఏపీసీడ్స్ సర్కిల్ నుంచి రామసేతు వంతెన వరకు నూతన డివైడర్లను ఏర్పాటు చేసి వాటి మధ్యలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణం తీసుకొచ్చారని తెలిపారు. రాజగోపురం నుంచి నాలుగో గేటు వరకు రోడ్డు విస్తరణ చేసి అభివృద్ధి పరిచారన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎప్పుడూ లేని విధంగా జనరంజకంగా నిర్వహించిన ఘనత ఒక్క ఎమ్మెల్యే బొజ్జలకే దక్కుతుందని తెలిపారు. పవిత్రమైన అసెంబ్లీలో జోకులు, డ్రామాలతో ఐదేళ్లు సాగిన విన్యాసాలు చూసిన ప్రజలు ఇప్పుడు శ్రీకాళహస్తి సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి, కావాల్సిన నిధుల గురించి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు వింటున్నారని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (స్కిట్) కళాశాలకు పూర్వవైభవం తీసుకురావడానికి ఎమ్మెల్యే చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. దాని ఫలితంగా జేవీఎన్టీయూలో భాగస్వామ్యానికి ప్రభుత్వం కూడా ఆమోద ముద్ర వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రతిపాదనలకే పరిమితమైన శివం టూ శివం రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారని ఇప్పుడా ఆ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. శ్రీకాళహస్తిలోని ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల అభివృద్ధిపై కూడా దృష్టి సారించి అభివృద్ధికి ప్రణాళికలు రచించారని తెలిపారు. అసంపూర్తిగానున్న ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పూర్తి చేసి అత్యంత వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారని, తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామంలో వెలసిన అగస్త్యేశ్వరాలయంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. అదేవిధంగా తొట్టంబేడు మండలంలోని కల్లిపూడి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లేందుకు వంతెన నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి యన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి ఈదులగుంట ఈద్గాను సుందరంగా తీర్చిదిద్ది దుస్థితికి చేరుకున్న షాదీమహల్ ను అభివృద్ధి పరిచారన్నారు. ఈద్గాలో నూతన నమాజ్ వాల్ ను నిర్మించి ముస్లిం మైనారిటీల నుంచి అభినందనలు అందుకున్నారని తెలిపారు. ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కొనసాగించడానికి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ప్రజాదర్బార్ను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చెబుతూపోతే శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. జరుగుతున్నా యని చెప్పారు. ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించి అమలు చేసే దిశగా చర్యలు చేపడుతూ తమ పెద్దలు పయనించిన అభివృద్ధి, సంక్షేమ బాటలో పయనిస్తూ శ్రీకాళహస్తి రూపురే ఖలు మార్చి జనరంజక పాలన అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలనే లక్ష్యంగా ముందుకువెళ్తున్న ప్రజా నాయకుడు శాసనసభ్యులు "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" ప్రయత్నాలు సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసిన యాసిన్ షరీఫ్

**ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి**

విశాలాంధ్ర-పలమనేరు: తన నలభై ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో అంకిత భావంతో పనిచేసిన యాసిన్ షరీఫ్ తను పని చేసిన చోటల్లా అందరి అభిమానాలు పొందారని గంగవరం ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గంగవరం మండలం బసవరాజపురం ఉర్దూ పాఠశాలలో పనిచేస్తూ నేడు పదవీ విరమణ చెందుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని జామియా ఫంక్షన్ హాల్లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వేణుగోపాల్ రెడ్డి ఇంకనూ మాట్లాడుతూ.. తనకు గత ముప్పై సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు యాసిన్ షరీఫ్ మంచి పరిచయస్తులన్నారు. పలమనేరు ఎం ఈ ఓ బాలసుందరం మాట్లాడుతూ.. యాసిన్ తన కుటుంబ సభ్యులందరినీ ఈ పదవీ విరమణ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం, మాట్లాడించడం ఓ గొప్ప అనుభూతి కలిగించిందన్నారు. గంగవరం మరో ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తనకు గురువుగా విద్యాబుద్ధులు నేర్పించిన యాసిన్ షరీఫ్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం విశేషమన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ..... ఉద్యోగులు ప్రతి ఒక్కరికీ చివరి దశలో పదవీ విరమణ చెందుతారని అయితే ఉపాధ్యాయులుగా పనిచేసి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. కార్యక్రమంలో యాసిన్ బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రధానోపాధ్యాయులు, వివిధ హోదాలలో వున్న యాసిన్ శిష్యులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని యాసిన్ షరీఫ్ దంపతులను సత్కరించి ఆయన కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని, ఆయన శేష జీవితం సుఖశాంతులతో కొనసాగాలని కోరుకున్నారు.

## పోర్ట్ఫోలియోను ప్రారంభించిన లౌరిట్జ్ నుడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: విద్యుత్, ఆటోమేషన్ రంగంలో అగ్రగామి అయిన లౌరిట్జ్ నుడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్, దేశంలోని కీలకమైన పారిశ్రామిక సమూహాలు, వృద్ధి కారిడార్లకు శక్తినిచ్చే లక్ష్యంతో తన అతిపెద్ద ఉత్పత్తి పోర్ట్ఫోలియోను ఆవిష్కరించినట్లు సిఓ ఓ.నరేష్ కుమార్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక చొరవలో భాగంగా, బ్రాండ్ దేశవ్యాప్తంగా 30 పారిశ్రామిక నగరాల్లో పర్యటిస్తోంది. స్థానిక నాయకులు, వాటాదారులు, పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో కలిసి భారతదేశ తయారీ, మౌలిక సదుపాయాల కేంద్రాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడాన్ని వేగవంతం చేస్తుంది. తక్కువ వోల్టేజ్, పారిశ్రామిక ఆటోమేషన్, కొత్త శక్తి ప్రకృతి దృశ్యానికి పరిష్కారాలపై బలమైన దృష్టితో, లౌరిట్జ్ క్నుడ్సెన్ భారతదేశ పారిశ్రామిక వెన్నెముకలోకి లోతుగా చేరే సాంకేతికత ఆధారిత పరివర్తనను నడుపుతున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రైవేటు బస్సు

**ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండలో బోయ కొండలో పెద్దబోగము, చిన్న బోగము పరిశుభ్ర పరిచే కార్మికుడు లోకేష్ను అమ్మవారి దర్శనం అనంతరం ప్రైవేటు బస్సు ఏపి 39 టిజె 5924లో తిరిగి ప్రయాణం లో ఆర్చి దగ్గరలో ఢీ కొట్టి నది. ఈ ప్రమాదంలో లోకేష్కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే లోకేష్ ను ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్దకు ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురైనారు. లోకేష్ ప్రజలతో, గ్రామస్థులతో సత్సంబంధాలు ఉండటంతో ప్రజలు ప్రైవేటు బస్సును నిలిపివేశారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం పై ఆరాతీస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల నూతన కార్యవర్గం ఎన్నిక



**విశాలాంధ్ర-పాకాల:** పాకాల మండలానికి చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ పాకాల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. డిస్ట్రిక్ట్ 317 ఈ జూన్ పర్సన్ మార్సాని విజయబాబు అధ్యక్షతన ఆదివారం సమావేశమైన లైన్స్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల ప్రెసిడెంట్ గా అనీల్ పోతుగుంట, సెక్రటరీగా మారసాని మహేష్ బాబు, ట్రెజరర్ గా మారసాని నాగేంద్ర, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా నెల్లూరు ధనంజయను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మారసాని విజయబాబు తెలిపారు. వీరి పదవీ కాలం 2025 జూలై ఒకటో తేదీ నుంచి 2026 జూన్ 30 వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో కృషి చేస్తోందని ఆయన వివరించారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రజలకు సరైన వైద్యం అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల కృషి చేస్తుందన్నారు. త్వరలో పాకాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల ఆధ్వర్యంలో హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో తొలుత డయాబెటిక్, గైనికాలజీ, ఆర్థో, న్యూరో సేవలు అందించనున్నట్లు వివరించారు. అటుతర్వాత కార్డియాలజీ సేవలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## పోలవరం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**విశాలాంధ్ర-పూతలపట్టు:** పూతలపట్టు మండలం పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981 82 నుండి 1985 86 వరకు విద్యాభ్యాసం చేసిన ఆనాటి విద్యార్థులు అందరూ వివిధ ప్రాంతాల్లో వివిధ హోదాలలో జీవితాలను గడుపుతున్న ఆనాటి విద్యార్థులు విద్యను నేర్పిన ఆనాటి గురువులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .45 వేల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం గత స్మృతులను నెమరు వేసుకొని వారి వయసును కూడా మరిచిపోయి ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఇక్కడ ఎంతో ఉత్సాహంగా గడిపారు. 1981 82 నుండి 1985 86 వరకు పదవ తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థులందరూ తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో అపూర్వముగా కలుసుకున్నారు. ఆయా సమయాల్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించుకున్నారు తమకు బోధించిన ఉపాధ్యాయులే కాకుండా ఆయా సమయాల్లో చదువుకున్న విద్యార్థులను కూడా వివిధ వృత్తులలో స్థిరపడి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న వారు ఉండటం గమనించదగ్గ అంశంఆ సమయంలో బోధించిన ఉపాధ్యాయులు జయరాం రెడ్డి, మనీ, వనజ శ్యామల, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేశారు .కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

### మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు జరిగిన మేలును వివరిద్దాం

**విశాలాంధ్ర - వెంకటగిరి :** చంద్రబాబు ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేసినమోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఈ క్రమంలో జూలై 8వ తేదీన వెంకటగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తనేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితెలియజేశారు ఆదివారం వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్ లో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు కూటమి నాయకులు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలను పకడ్బందీగా అమలు చేస్తున్న సమయంలో రాష్ట్రం శ్రీలంక అవుతుంది అని చెప్పిన సీఎం చంద్రబాబు , సంపద సృష్టించడం తనకు తెలుసని తాను ఇస్తున్న సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తానన్న మాటను ఆయన తప్పారని విమర్శించారు చంద్రబాబు హయాంలో ఏ పంటను సాగుచేసిన రైతు కూడా ఆనందంగా లేరని గిట్టుబాటు ధరలు అందించకుండా వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసారని తెలిపారువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు సర్కార్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు.వైఎస్ఆర్సిపి కార్యకర్త సింగయ్య మృతి ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్ పై కేసు నమోదు పై న్యాయస్థానం అక్షింతలు వేసిందని గుర్తు చేశారు.

## పాండురంగా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నేదురుమల్లి

**విశాలాంధ్ర- వెంకటగిరి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి రూరల్ మండలంలోని యాతలూరు గ్రామానికి చెందిన జంగాలపల్లి పాండురంగారెడ్డి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. నేదురుమల్లి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు జంగాలపల్లి చిరంజీవులు రెడ్డి ఈనెల 11వ తేదీన స్వర్గస్తులైనారు. ఆదివారం చిరంజీవులు రెడ్డి నివాసం వద్ద జరిగిన ఉత్తరక్రియలు కార్యక్రమంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొంతసేపు స్థానిక కార్యకర్తలతో మాటా మంతి తో స్థానిక స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు.

## కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సదస్సు

**విశాలాంధ్ర-తిరుపతి:** కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్టు) - సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్ట్) పార్టీ ఆధ్వర్యంలో యూత్ హాస్టల్ నందు సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైనటువంటి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కామ్రేడ్ సి.హెచ్.ప్రమీల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినప్పటికీ ఏ హామీలైతే చెప్పి ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచారో అవే హామీలను అమలు చేయడం లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని అమలు చేయలేదని అరాకొర పథకాలు అమలు చేసి కాలాన్ని వెళ్లదీస్తున్నదని నిలదీశారు. మరో వైపు ప్రజలకు కావాల్సింది పథకాల పేరుతో బిచ్చం రూపంలో డబ్బులు ఇవ్వడం కాదని నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉపాధిని అందించాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, కరెంట్ ఛార్జిలను తగ్గించాలని అన్నారు. స్కూల్ వర్కర్స్ కు పెండింగ్ లో వున్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. బిజెపితో కూటమి ప్రభుత్వ భాగస్వామ్యంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీల నాయకులు ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని ఎందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు జీవో 117 ను తాము అధికారంలోకి వస్తే అమలు చేయబోమని చెప్పిన కూటమి ప్రభుత్వము, అధికారంలోకి వచ్చిన వెంటనే రకరకాల పేర్ల మీద రేషనలైజేషన్ పేరు ప్రభుత్వ పాఠశాలల మూసివేతను కొనసాగిస్తూనే ఉన్నాయని. తిరుపతి జిల్లాలో సుమారు 600 స్కూల్స్ మూసి వేయడానికి ముందుకెళ్తున్నారని దుయ్యబట్టారు. ఈ సదస్సుకు వక్తగా హాజరైన రాఘవ గారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యము, ఉపాధి కల్పించడం ప్రభుత్వం ప్రాథమిక కర్తవ్యం అని గుర్తు చేశారు. అలా చేయాలని పరిస్థితులలో ప్రజలే ఐక్యమై ఉద్యమించాలని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ నగర ఇంచార్జ్ ఏ.హరీష్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షం పడిన నగరంలోని రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని, దీనికి తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు.మరోవైపు డ్రగ్స్, మద్యాన్ని విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని, డ్రగ్స్ తయారయ్యే మూలాలను గుర్తించి దీని వెనక వున్న బడా వ్యాపారస్తులను శిక్షించడం పక్కనబెట్టి, డ్రగ్స్ సరఫరాను ఆపాల్సింది పోయి ప్రజలందరినీ పక్కదారి పట్టించే విధంగా ప్రభుత్వ అధికారులు, నాయకులే బ్యానర్లు పట్టుకుని యువతకు, విద్యార్థులకు సందేశాలివ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.మరోవైపు రుయా, స్విమ్స్ హాస్పిటల్ లో శాశ్వత ప్రాతిపదికన పోస్టులు భర్తీ చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలో ఖాళీగా వున్న పోస్టులు భర్తీ చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఎస్ మహిళా సంఘం నాయకురాలు ఎల్.ఎన్. లక్ష్మి, ఆంధ్ర ప్రదేశ్ యునైటెడ్ స్కూల్ వర్కర్స్ యూని యన్ నాయకులు వెంకటసుబ్బయ్య, ఏ.ఐ.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘం నాయకులు ఎన్.నవీన్ కుమార్ మరియు కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రతాప్, అమీనా, మొబీనా, విద్యార్థి సంఘం నాయకులు తేజశ్రీ, ఉన్నతి, ఇషాక్, ధీరజ్, తులసి పాల్గొన్నారు.

## సమాజం మార్పు సాహిత్యం తోనే సాధ్యం

### వీక్షణం సంపాదకుడు వేణుగోపాల్

**విశాలాంధ్ర- పలమనేరు :** సమాజ మార్పు సాహిత్యంతోనే సాధ్యమని వీక్షణం సంపాదకుడు ఎన్.వేణుగోపాల్ తెలిపారు అందులో భాగంగా ఆదివారం పట్టణంలోనే లయన్స్ క్లబ్ లో పలమనేరు బాలాజీ రచించిన రెండు పుస్తకాల పరిచయ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ..తెలుగు సాహిత్యంలో ఎరుకల జీవన గాథలను తొలిసారిగా వెలుగులోకి తీసుకువచ్చిన రచయిత పలమనేరు బాలాజీ అనిఅన్నారు. మానవ సంబంధాల గురించి కథలు కవిత్వం ద్వారా సమాజానికి మంచి రచనలు పలమనేరు బాలాజీ అందించారని ప్రముఖ రచయిత్రి వి.ప్రతిమ అన్నారు.ప్రపంచ సాహిత్యంలో ఆదివాసీలకు సంబంధించిన ముఖ్యమైన సాహిత్య చరిత్ర అందరూ అధ్యయనం చేయాల్సి ఉంటుందని, ఇదే క్రమంలో తెలుగు ఆదివాసి సమాజంలో ఎరుకల జీవితాలను వెలుగులోకి తీసుకొని వచ్చి , ఎరుకల జీవితంలోని ఉద్వేగాలను కథలుగా పలమనేరు బాలాజీ మలచారని ప్రముఖ రచయిత సుంకోజి దేవేంద్రాచారి చారి అన్నారు.పలమనేరు బాలాజీ ఎరుకల కథలు ఏకలవ్య కాలనీ, కవిత్వం లోపలేదో కదులుతున్నట్టు పుస్తకాలను సభకు ప్రముఖ రచయితలు కవులు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, ప్రముఖ రచయితలు మంచికంటి, టి ఎస్ ఏ కృష్ణ మూర్తి, కృష్ణ స్వామి రాజు,కవితశ్రీ, ఎండపల్లి భారతి, పి. తులసి నాదం నాయుడు, జక్కన్న, తొండవాని గోపీనాథ్, పేట యుగం ధర్, మురిశెట్టి గోవిందు, మేఘనాధ రెడ్డి,సీఎన్ చంద్రశేఖర్, వంగాల సంపత్ రెడ్డి, గిరిధరమూర్తి ,యుగంధర్, షేక్ హసీనా బేగం, పత్తిపాటి రమేష్ నాయుడు, గండికోట వారిజ, సిహెచ్ నాగార్జున శర్మ, చంద్రశేఖరయ్య, దోర్నాదుల సిద్ధార్థ, సంధ్యా శర్మ, ఎర్రయ్య, మల్లెల నాగరాజు, పివి ప్రసాద్, బ్రహ్మానంద్, నవ్యాంధ్ర రచయితల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు కరణం విమల, రెడ్ క్రాస్ అసోసియేషన్ నాయకులు ఎంఆర్ సహదేవ నాయుడు, రసజ్ఞుల సమాఖ్య శ్రీపురం సీతారామయ్య, ఎన్జీవో నాయకులు ఆనంద్, లక్ష్మీపతి, రైతు నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.

### రాష్ట్ర పరిస్థితి పెనం నుంచి జారి

## పొయ్యిలో పడినట్లు ఉంది

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పరిస్థితి పెనములో నుంచి జారి పొయ్యిలో పడినట్లు ఉందని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. తిరుచానూరు లోని శ్రీ ఆది వారాహి అమ్మవారిని దర్శించుకున్న ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పబ్లిసిటీ పిచ్చితో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపైన, దళితులపైన, రైతుల పైన, బీసీల పైన, మహిళల పైన అనేక దాడులు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దానికి ఉదాహరణ హిందుత్వానికి ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుచానూరు లోనే అక్రమ ఇసుక రవాణాకు, రియల్ ఎస్టేట్ కు అడ్డుగా భావించి ఆదివారాహి అమ్మవారు, నాగాలమ్మ అమ్మవారి దేవాలయాలను కూల్చివేత దీనికి ఉదాహరణ అని అన్నారు. కూటమి ప్రభుత్వం, పూర్వం మహమ్మదీయుల పాలన కంటే దారుణంగా తయారయిందని అన్నారు. ఇలాంటి ఘటనలే కూటమి ప్రభుత్వానికి హిందుత్వంపై ఉన్న చిత్తశుద్ధికి ఉదాహరణగా ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు. తిరుచానూరులో ధ్వంసం అయిన ఆలయాలు తిరిగి నిర్మించి కూటమి ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని లేదంటే బీసీవై పార్టీ, హిందువుల పక్షాన నిలిచి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న కురుగొండ్ల

**విశాలాంధ్ర-వెంకటగిరి :** సింగపూర్ దేశం లో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నట సార్వభౌమ శ్రీ నంద మూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా మహా నాడు కార్యక్రమంలో అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాధవల నాయుడులతో కలిసి పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ" ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు యోగేశ్వరరావు, కలువాయి మండల నాయకులు బొట్టా హజరత్ నాయుడు, సింగపూర్ తెలుగు ప్రజలు, తదితరులు పాల్గొనడం జరుగుతుంది.

## మరణానికి కారణమయ్యే మత్తును తరిమేద్దాం

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** సమాజంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమించి, మానవాళిని సమూలంగా నిర్వీర్యం చేస్తూ మనుషుల మరణానికి కారణమవుతున్న మత్తును సమాజం నుండి తరిమేద్దాం రండి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు.'డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు' అనే నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పిలుపును అందుకుని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జయరాంరావు వీధి లోని, పూసల వీధి కూడలిలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉండి, అరాచక వాదులకు టానిక్ వలె ఉపయోగపడిన గంజాయి మహమ్మారిని సమాజంలో లేకుండా సమూలంగా నాశనం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ నుండి మాదకద్రవ్యాల ముప్పును నిర్మూలించడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, సయ్యద్ చాంద్ బాషా, మణి, భగత్, సంజాకుల మురళీకృష్ణ, బిజెపి నాయకుడు సుకుమార్, శివ, సులేమాన్, గగన్ యాదవ్, కృష్ణమూర్తి, అహ్మద్, రియాజ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : సీఐ శ్రీనివాస్

**విశాలాంధ్ర-గూడూరు:** రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని గూడూరు రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాత నేరస్తులు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, అలా కాదని చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులు సత్ప్రవర్తన కలిగి ఉండి, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల పై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు రెండో పట్టణ ఎస్. ఐ సుబ్రమణ్యం రాజు, పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## 470 నేత్రదాతగా మద్దూరి రాధమ్మ

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట :** సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా సూళ్లూరుపేట, కచ్చేరి వీధి వాస్తవ్యులు కీ.శే. మద్దూరు రాధమ్మ లి (72సం.లు) మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేయడం జరిగింది. వీరు మరణించినా నేత్రదానం ద్వారా ఇద్దరు శరీరాలలో జీవించేఉంటారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో వీరు 470వ నేత్రదాత గా నిలిచారు అని ఆశ్చర్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం.ఎం. చంద్రబాబు తెలిపారు.

## వేడుకగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### అక్షయ క్షేత్రంలో అనాథ పిల్లలకు బ్రెడ్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అత్యంత వేడుకగా సాగాయి.తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం సమీపంలోని అక్షయ క్షేత్రంలో ఆదివారం మోహిత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు.అనేక మంది అనాథ పిల్లల మధ్య భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బ్రెడ్లు, స్వీట్లు పండ్లు అనాథ పిల్లలందరికీ అందజేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ..దేవుడు అనుగ్రహం,ప్రజల అండతో చెవిరెడ్డి కుటుంబం రాజకీయంగా రాణిస్తారని చెప్పారు.చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కష్టసుఖాల్లో చెవిరెడ్డి కుటుంబం అన్ని రకాలుగా అండగా నిలిచిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు.ఎన్ని కుట్రలో కుతంత్రాలు కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జనం మధ్యకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.దేవుని అండా ప్రజాభిమానం ఉంటే చంద్రగిరి కోటపై మళ్లీ వైసీపీ జెండాను తప్పక ఎగరేస్తామని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి స్పష్టం చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, రాజకీయ భవిష్యత్తు ఉన్నతంగా కలగాలని శ్రీవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభిమానులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెంగల్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రఫీ, శేషారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పార్థసారథి, వెంకటరమణ నాయక్, మోహన్ రెడ్డి, వేంకటేశ్వర్లు, నాగరాజు రెడ్డి, మహేంద్ర, జగన్, చరణ్, ఓం ప్రకాష్, భూపాల్, గిరి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన కోలా ఆనంద్

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ మనసులోని మాట మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నాయకులు కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ మూడో తారీఖున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఇప్పటి వరకు 123 ఎపిసోడ్స్ మన్ కీ బాత్ కార్యక్రమాలు నిర్వహించారని నేడు జరిగిన కార్యక్రమంలో ఇటీవల విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగ దినోత్సవం 3 లక్షల మందితో అద్భుతంగా నిర్వహించాని ప్రధాని కొనియాడారని. భారతదేశ అభివృద్ధి దేశానికి రక్షణ బీజేపీ తోనే సాధ్యమని కోలా ఆనంద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేళం గారి సుబ్రహ్మణ్యం, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడాం కృష్ణయ్య, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తాని కొండ్ల భరత్ నాయుడు, పుణ్యం ఢిల్లీ రెడ్డి, నాని, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ

**విశాలాంధ్ర-గూడూరు:** గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు తల్లి పిల్లలకు పౌష్టికాహారం ను లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జె.పి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా కొండూరు ప్రభాకర్ రాజు, విజయమ్మలు వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి.రావు, క్లబ్ సభ్యులు మురళి రాజు, గోపినాథ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, గురునాథం, స్వామి, రవీంద్ర రెడ్డి, మురళీ కృష్ణ, వెంకయ్య, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, విజయ కుమార్, కావేరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడిపాల ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర - గుడిపాల :** గుడిపాల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో జరుగనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొనాల్సిందిగా కోరారు. "ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం" తీరును సమీక్షించి, మండల అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా కార్యాచరణ వివరాలను వ్రాతపూర్వక నివేదిక రూపంలో జూన్ 25 లోపు అందించాలి. ఆ నివేదికలను జూన్ 28 లోపు ఎంపీడీవో కార్యాలయానికి సమర్పించవలసిందిగా సూచించారు. ఈ సమావేశానికి సంబంధించి వివరాలు అధికారికంగా మెసెంజర్ ద్వారా సంబంధిత సభ్యులకు పంపించబడ్డాయని, అవసరమైన అంశాలపై దస్తావేజులు సిద్ధంగా ఉంచి సమావేశానికి తప్పకుండా హాజరవ్వాలని ఎంపీడీవో శిరీష సూచించారు.

## సత్యవేడులో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-సత్యవేడు:** సత్యవేడు పట్టణంలోని శ్రీవెంకటేశ్వర 24 గంటలు ఆస్పత్రి ప్రాంగణంలో మిషన్ ఫర్ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి రోగులనుంచి విశేష స్పందన లభించింది. శ్రీవెంకటేశ్వర ఆసుపత్రి అధినేత రాజేంద్రన్ పర్యవేక్షణలో చెన్నై శంకర్ నేత్రాలయానికి సంబంధించిన రాము, అల్ ఫోన్స్ సూపర్వైజర్ల బృందం రోగులను పరీక్షించి ఉచితంగా చికిత్స చేశారు. ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని నలుమూల ప్రాంతాల నుంచి 165 మంది రోగులు పాల్గొన్నారు.వీరికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 70 మంది ఆపరేషన్ చేయడానికి వైద్యులు సిఫార్సు చేశారు. దీంతోపాటు దూరదృష్టి, దగ్గర దృష్టి లోపాలు ఉన్న రోగులు 30 మందికి కంటి అద్దాలు ఇవ్వనున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఉదయం 9 గంటల ప్రారంభమైన కంటి వైద్య శిబిరం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. కంటి ఆపరేషన్లకు సిఫార్సు చేసిన 70 మందిలో మొదటి బృందం 35 మందిని ఆదివారమే చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రికి తరలించారు. సోమవారం మరో 35 మందిని చెన్నైకు తరలించి ఆపరేషన్ చేయనున్నారు. ఆపరేషన్ కోసం సిఫార్సు చేసిన రోగులకు ఎటువంటి రవాణా చార్జీలు లేకుండా సత్యవేడు నుంచి చెన్నైకి తీసుకెళ్లి ఆపరేషన్ నిర్వహించిన అనంతరం తిరిగి సత్యవేడుకు సురక్షితంగా చేర్చనున్నారు. ఈ కార్యక్రమంలో కంటి అద్దాల నిపుణుడు మునివేలు, సామాజిక సేవా కార్యకర్త కిషోర్ కుమార్ రెడ్డి,పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్:** వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక తిరుచానూరు శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విశాఖ పట్నం మయూరి నృత్య నికేతన్, నాట్యాచారులు ఉషారాణి వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గజాననయుతం అంటూ సాగే ఈ పాటతో మొదలై బ్రహ్మాంజలి, అదివో అల్లాదివో శ్రీ హరి వాసము, గజవధన బెడువే, శ్రీమన్ నారాయణ, జాతీశ్వరం, తరంగం, గణేష్ కవుతువం, రామాయణ శబ్దం, నారాయణ గోవింద హరి, గరుడ గమన రారా తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి (ఏఓ)సుధాకర్ పర్యవేక్షించి కళాకారులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు ఉషా రాణి, ఏఈ రాధాకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీడీ నెల్లూరులో మామిడి రైతుల నిరసన

- రహదారి పై రాకపోకలు నిలిచిపోయిన వైనం

**విశాలాంధ్ర-వెదురుకుప్పం:** జీడి నెల్లూరు లోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద రైతులు నిరసన చేపట్టారు.ఆదివారం పుత్తూరు చిత్తూరు ప్రధాన రహదారి పై బైఠాయించి ప్రభుత్వానికి, అధికారుల పనితీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులు నరకయాతన పడుతున్నామని అన్నారు. మామిడి పంట అమ్ముకోవడానికి ట్రాక్టర్‌ల ద్వారా పరిశ్రమకు తీసుకొస్తే వారం రోజుల పాటు రోడ్డు పైనే గడపాల్సివస్తుందని వాపోయారు.అధికారులు, దళారీలతో కుమ్మక్కై రాత్రి పూట టోకెన్ లతో పనిలేకుండా అప్పుడే తీసుకొచ్చిన మామిడి ట్రాక్టర్ల ను అనుమతిస్తున్నారని, వారం పాటు ఉన్న తమకు మోసం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా టోకెన్ లు పొంది క్యూ ప్రకారం వేచి వుండే రైతులకు కలెక్టర్ ఆదేశించినా కనీస సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలమైనారని తెలిపారు.కనీసం తాగునీరు కూడా అందించడం లేదని చెప్పారు. ఉదయం, మధ్యాహ్నం అందించే తిండి సక్రమంగా అందడం లేదన్నారు. రాత్రి సమయాల్లో భోజన వసతి పూర్తిగా లేదన్నారు. అలాగే పస్తుల తో రోడ్డుపై గడపాల్సివస్తుందని తెలిపారు. జైన్ ఫ్యాక్టరీ సిబ్బంది రైతులను హీనంగా మాట్లాడుతున్నారని చెప్పారు. వారం పాటు నరకయాతన పడుతుంటే ఎవరూ పట్టించుకోలేదని అందుకే రోడ్డుపై బైఠాయించామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ధర అమలు చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణం మామిడి రైతుల బాధలు పట్టించుకుని రైతులకు న్యాయం చేసే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు: జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర-చిత్తూరు:** చిత్తూరు కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేశామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరూ కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ కింద పిజిఆర్ఎస్ రద్దయినందున ప్రజలు వ్యయ ప్రయాసలు పడి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# కంపోస్ట్ యార్డును తరలించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు

**విశాలాంధ్ర-చిత్తూరు:** చిత్తూరు నగరంలోని లెనిన్ నగర్‌లో ఉన్న కంపోస్ట్ యార్డును తరలించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజ్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ లెనిన్ నగర్ పార్టీ శాఖ సమావేశం లెనిన్ నగర్ కాలనీ పార్టీ శాఖ కార్యదర్శి కే.మణి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ 1981 సంవత్సరంలో బీడీ కార్మికులకు ఆనాటి ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించడంతో బీడీ కాలనీగా, లెనిన్ నగర్ కాలనీగా ఏర్పాటయింది. ప్రస్తుతం మంగసముద్రం హౌసింగ్ కాలనీ లోని పై కాలనీ, క్రింద కాలనీ 5 వేల కుటుంబాలు కలిగిన పెద్ద కాలనీగా ఏర్పాటై సుమారు 40 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. లెనిన్ నగర్ లోని మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ వలన 50 డివిజన్లోని వ్యర్థపదార్థాలు, చెత్తాచెదారాలు కంపోస్ట్‌కు అన్‌లోడ్ కావడంతో వర్షాకాలంలో, గాలి కాలంలో కంపోస్టు యార్డులో నుండి వచ్చు కుళ్ళిన దుర్వాసనతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఈ కంపోస్టు యార్డును తరలించాలని గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు దృష్టికి తీసుకొస్తున్న పోరాటం చేస్తున్న అధికారులు పట్టించుకోలేదన్నారు. వెంటనే కంపోస్ట్ యార్డ్‌ను తరలించడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాలనీ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే.మణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.విజయ గౌరి ఏ.జమీలాభి, హెచ్. బాలాజీ రావు, సుబ్రహ్మణ్యం, తిరువంగడం, బషీర్, కరీం, కలై వాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# శక్తి పీఠాన్ని సందర్శించిన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి రాయల చెరువు రోడ్డులోని శ్రీ శక్తిపీఠం శ్రీ పాతాళ శ్వేత వారాహీ క్షేత్రంలో శ్రీ వారాహీ నవరాత్రులు సందర్భముగా అమ్మవారిని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం శ్రీ మరకత శక్తి కాళీదేవి, శ్రీ మరకత సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ శక్తి పీఠాదేశ్వరీ మాతాజీ రమ్యానంద భారతి స్వామిని మర్యాద పూర్వకంగా ఛైర్మన్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ మాట్లాడుతూ, శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించి స్వామి వారు, మాతాజీ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ శక్తి పీఠంలో చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ పీఠంలో పూజా కైంకర్యాలు, అన్నదానం చాలా బాగా చేస్తున్నారని చెప్పారు. ఈ పీఠాన్ని సందర్శిస్తే కష్టాలు తీరుతాయనే విశ్వాసంతో భక్తులు చాలా మంది వస్తున్నారని ఛైర్మన్ చెప్పారు. ప్రస్తుతం టిటిడి చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు అభినందించారని తెలిపారు. ముందుగా టిటిడి ఛైర్మన్ శ్రీ శక్తి పీఠం చేరుకోగానే నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం టిటిడి ఛైర్మన్ ను సత్కరించి వైదేహి మాలను సమర్పించారు. శ్రీ శక్తి పీఠం తరుపున పుస్తక ప్రసాదాన్ని ఛైర్మన్ కు అందించారు. అనంతరం స్వామి, అమ్మవారిని టిటిడి ఛైర్మన్ శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలను అందించారు.

# త్వరలో జూనియర్స్ సిపిఎల్-1 ప్రారంభం

- పోస్టర్ ఆవిష్కరించిన సిడిసిఏ అధ్యక్షుడు విజయ్ కుమార్
- చిన్న వయసు నుంచే క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం
- 8 టీం లతో జూనియర్ సిపియల్-1
- లైవ్ లో 20-20 మ్యాచ్ లు నిర్వహణ
- జిల్లా అధ్యక్షులు విజయకుమార్ క్రికెట్ విజయ్

**విశాలాంధ్ర-తిరుపతి:** రాష్ట్రస్థాయిలో ఎక్కడా లేనివిధంగా తిరుపతిలో నిర్వహించిన చిత్తూరు ప్రీమియర్ లీగ్ వన్(సిపిఎల్ -1) ఎంతో సక్సెస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సిపిఎల్ ద్వారా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఎసిపి)కి మొట్టమొదటిసారిగా 60 మంది రిజిస్టర్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అదే తరహాలో చిన్న వయసు నుంచి క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 12 సంవత్సరాల పైన 16 సంవత్సరాల లోపు వయసు గల క్రికెట్ క్రీడాకారులకు జూనియర్స్ సిపిఎల్ -1 నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏసిఏ రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్ క్రికెట్ విజయ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాయ్ వైస్రాయ్ హోటల్లో జూనియర్ సిపిఎల్ -1 పోస్టర్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ అందరి సహకారంతో సిపిఎల్ వన్ ఎంతో విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. అందులో రంజీ,స్టేట్స్, డిస్టిక్స్ ఆడిన క్రీడాకారులు ఎంతో గొప్పగా ఆడి ఉత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. ఆ మ్యాచులు ద్వారా వారు ఏపీఎల్ కు మరింత దగ్గరయ్యారని చెప్పడానికి ఆనందిస్తున్నానన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎపిఎల్, ఐపిఎల్ ఎక్కువమంది ఆడాలన్న ముఖ్య ఉద్దేశంతోనే సిపిఎల్ వన్ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిన్న వయసు నుంచి క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో అతి త్వరలో జూనియర్స్ సిపిఎల్ -1 నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 12 పైన నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న క్రికెట్ క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నామన్నారు. తద్వారా వారి ప్రతిభ మరింత చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా 20-20 లీగ్ ఫార్మేట్ లో నిర్వహించే ఈ సిపిఎల్ లో టీంలను ఫ్రాంచైజీ ద్వారా దక్కించుకునేందుకు ఆసక్తి కలిగిన యజమానులు ముందుకు రావాలని క్రికెట్ విజయ్ కోరారు. మరిన్ని వివరాలకు సిడిసిఏ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్ 8886185559, సునీల్ 9000214966 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊక విజయ్ కుమార్, కార్పొరేటర్లు నరసింహచారి, నరేంద్ర, సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి,శ్రీధర్ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్, రమణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.